మలుపుల వద్ద భయం.. భయం



స్నానాల లక్ష్మీపురం వెళ్లే మార్గంలో సూచిక బోర్డు లేని మూలమలుపు

- ప్రమాదాలు జరుగుతున్నా సూచిక బోర్డులు కరువు
- ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి
- పట్టింపులేనట్లుగా అధికారుల తీరు

వైరారూరల్: నిత్యం ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలు సాగించే మార్గాలవి. ఈ మార్గాలన్నీ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేవి కావడంతో సహజంగానే చాలా చోట్ల మూలమలుపులు ఉన్నాయి. అయితే, ఈ ప్రాంతాలు ప్రమాదరకరంగా ఉన్నాయని తెలిసినా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా సమీపానికి వచ్చే వరకు ఎదురుగా వాహనాలు వస్తున్న విషయం గుర్తించలేక ఎక్కడో చోట ప్రమాదాలు నిత్యకృత్యంలా మారాయి.

చాలాచోట్ల అదే పరిస్థితి..

మండలంలోని గండుగలపాడు, స్నానాల లక్ష్మీపురం, ముసలిమడుగు, సిరిపురం, పుణ్యపురం, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు గ్రామాలతో పాటు అష్టగుర్తి, గొల్లెనపాడు, ఖానాపురం, గన్నవరం, కొండకొడిమ గ్రామాలకు వెళ్లే మార్గాల్లో మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి వేళ దగ్గరికి వచ్చే మలుపులు కనిపించకని పరిస్థితి నెలకొంది. మూలమలుపులు ఉన్న చోట్ల స్టిక్కరింగ్ బోర్డు ఏర్పాటు చేయక వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పుణ్యపురం గ్రామానికి వెళ్లే మార్గంతో పాటు గన్నవరం వద్ద ఒకేచోట రెండు మూలమలుపులు ప్రమాదకరంగా ఉండి ఎదురుగా వచ్చే వాహనాలు కానరావడం లేదు. ఇలాంటి ప్రాంతాల్లో పలు ప్రమాదాలు జరిగినా రక్షణ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. మరిన్ని ఘటనలు జరగకముందే మూలమలుపుల వద్ద సూచికబోర్డులు, సమీపాన స్టిక్కరింగ్ బోర్డులు ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.



కేజీ సిరిపురం - లక్ష్మీపురం గ్రామాల మధ్యలో..

3 కిలోమీటర్లు... 12 మలుపులు



అష్టగుర్తికి వెళ్లే మార్గమధ్యలో..

వైరా మండలం పాలడుగు, గన్నవరం మధ్య సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉండగా.. ప్రమాదకరంగా సుమారు 12 వరకు మూలమలుపులు ఉన్నాయి. అలాగే, సిరిపురం, పుణ్యపురం, సిరిపురం, స్నానాల లక్ష్మీపురం గ్రామాల మధ్యలోనూ పదుల సంఖ్యలో మూలమలుపు ప్రమాదకరంగా మారాయి. ఇలాంటి ప్రదేశాల్లో అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గన్నవరం, పాలడుగులో రోడ్డులోని ఒక మూలమలుపు వద్ద గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో బోనకల్ మండలానికి చెందిన ఒక వ్యక్తి సుమారు మూడు రోజుల పాటు ఆస్పతిలో చికిత్స పొంది మృతి చెందాడు. ఇలాంటి ఘటనలు జరుగుతున్నా అధికారులు సూచిక బోర్డులు కానీ, స్టిక్కరింగ్ బోర్డులు కానీ ఎందుకు ఏర్పాటు చేయడంలో అంతుపట్టడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

ప్రమాదకరంగా ఉన్నాయి.



మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే మార్గాల్లో ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇటువంటి ప్రదేశాల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఎక్కడ సూచికబోర్డులు లేకుండా పోవడం విచారకరం. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– రుద్రాక్షల ఉదయ్‌కుమార్, విప్పలమడక

అధికారులు స్పందించాలి



ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే మార్గమధ్యలో ఉన్న మూలమలుపులు దగ్గరకు వెళ్లే వరకు కూడా కనబడడం లేదు. ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా చర్యలు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– ఐనాల రాజీవ్, కేజీ సిరిపురం

భావితరాలను ఆరోగ్యంగా తీర్చిదిద్దండి..

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: పిల్లలను ఆరోగ్యంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్‌వాడీ టీచర్లపై ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తెలిపారు. సత్తుపల్లిలో మూడురోజుల పాటు అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన శిక్షణ గురువారం ముగియగా ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకారం సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. అనంతరం టీచర్లకు యూనిఫామ్ చీరలు పంపిణీ చేశారు. సీడీపీఓ మెహరున్నీసాబేగం, సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, భవాణి, గంగాజలం, కమల, వసంతరాణి, రజిని, రమాదేవి, సుజాత, కోఆర్డినేటర్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, విజయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆమరణ దీక్షను విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్: బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు అమలుచేయాలనే డిమాండ్‌తో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా దీక్ష పోస్టర్లను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు సమర్పించినా గవర్నర్ స్పందించలేదని తెలిపారు. నాయకులు వినుకొండ కృష్ణ, మరీదు ప్రాసద్‌గౌడ్, పద్మజ్యోతి, వెంకటేశ్వరరావు, కాంతారావు పాల్గొన్నారు.



దీక్ష పోస్టర్లతో ఎమ్మెల్యే రాగమయి, శ్రీనివాస్ తదితరులు

వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలి

కల్లూరు: తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా మూడో మహాసభ ఈనెల 20న జరగనున్నందున వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కార్మికులు కోరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావుకు ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు గురువారం వినతిపత్రం అందచేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కొత్త సిబ్బంది నియామకం, కనీస వేతనాల అమలుకోసం మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు వేము రాంబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో దామాల దయాకర్‌రావు, ఊడల కృష్ణమూర్తి, ఎస్‌కే.వజీర్‌మియా, సుధాకర్, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ప్రపంచ వెదురు దినోత్సవం..

తల్లాడ: మండలంలోని అంజనాపురంలో గురువారం ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మేదర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా వెదురుతో చేసిన వస్తువులను ప్రదర్శించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మేదర వృత్తిలో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మేదర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసం సైదులు, మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్‌రావుతో పాటు కేతినేని చలపతిరావు, పులి కృష్ణయ్య, సాయిన్ని ప్రకాశరావు, జిల్లా నాయుకులు వాసం నాగయ్య, చందా మదార్, అంకోలు శ్రీనివాసరావు, వాసం చిన్న నాగేశ్వర్‌రావు, అంకోలు రామజోగయ్య పాల్గొన్నారు.



వెదురు ఉత్పత్తులు ప్రదర్శిస్తున్న మహిళలు

సీడీఏ ఆధ్వర్యాన చేతిపంపుల ఏర్పాటు

కల్లూరురూరల్: సీడీఏ(సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్) సంస్థ సమకూర్చిన రూ.1.60 లక్షలతో మండలంలోని చంద్రుపట్ల, ఎన్‌టీఆర్ కాలనీల్లో చేతి పంపులు ఏర్పాటుచేశారు. వీటిని గురువారం సంస్థ ప్రతినిధులు మైకేల్ వైజర్, పి.ఎనోష్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాటమనేని వెంకటేశ్వరరావు, మాగంటి ప్రభాకర్‌రావు, వల్లభనేని రవి, తాళ్లూరి సుమన్, దాసరి డేవిడ్‌రాజు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. తాగునీటి సమస్యకు పరిష్కారంగా చేతిపంపులు వేయించిన ప్రతినిధులను గ్రామస్తులు సన్మానించారు.



బోరును ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు, గ్రామస్తులు

పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

ఎర్రుపాలెం: సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈనెల 22న జమలాపురం నుంచి ఎర్రుపాలెం తహసీల్ వరకు నిర్వహించనున్న పాదయాత్ర కరపత్రాలను గురువారం సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, నాయకుడు దివ్వెల వీరయ్య ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పలు గ్రామాల్లో అక్రమంగా క్వారీలు ఏర్పాటుచేసిన కొందరు మట్టి తవ్వకాలు చేపడుతున్నా అధికారులు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి తోడు ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హన్మంతరావు, సగుర్తి సంజీవరావు, నాగులవంచ వెంకట్రామయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

ఉపాధ్యాయులకు ఏఐపై శిక్షణ

కారేపల్లి: గిరిజన సంక్షేమ శాఖ పరిధి పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిజ్ఞానంతో బోధించేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు డీడీ విజయలక్ష్మి, ఏసీఎంఓ ఎల్.రాములు తెలిపారు. కారేపల్లిలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు గురువారం ఏర్పాటుచేసిన శిక్షణలో వారు మాట్లాడారు. విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా బోధనలో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఏఐ ఆధారిత బోధనపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్లు జె.గోపి, ఎస్.రమేష్, బి.బాల శిక్షణ ఇవ్వగా హెచ్‌ఎంలు బి.ధర్మా, జి.నాగరాజు, బాష్‌సింగ్, బి.రాందాస్, బానుచందర్, రవి, సోమ్లా, రాములు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న ఏసీఎంఓ రాములు

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి



కల్లూరులో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కల్లూరు: టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) అర్హత తప్పనిసరి నిబంధన నుంచి సర్వీస్‌లో ఉన్న పాధ్యాయులను మినహాయించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ.వీ.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కల్లూరు మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం పర్యటించిన ఉపాధ్యాయులను సమస్యలు తెలుసుకున్నాక మాట్లాడారు. ఉపాధ్యాయ శిక్షణ పొంది, డీఎస్సీలో ప్రతిభ చాటి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఇప్పుడు టెట్ తప్పనిసరి చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.రాములు, ఎం.వెంకటేశ్వరరావు, బి.నాగు, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్‌లో ఉపయోగంగా ఉంటుందని ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ నిర్వాహకులు దాసరి రంజిత్ సూచించారు. సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో చదువుతూనే సానుకూల దృక్పథాన్ని పెంచుకుంటే లక్ష్యసాధన సులువవుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వీ.రామచంద్రరావు, పద్మజ్యోతి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కృషితోనే సమస్యల పరిష్కారం

మధిర: విద్యారంగంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తోందని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో టైం టేబుల్ మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యాన గురువారం మధిరలోని గురుకుల ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంగారావు, నాయకులు మాట్లాడుతూ గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాల సమస్యను ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యాన పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలే సుధాకర్‌తో పాటు డి.వెంకటేశ్వరరావు, తూమాటి కృష్ణారెడ్డి, సీహెచ్‌వీ.రవికుమార్, ఎండీ.జమీర్, డి.శ్యామలరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



గురుకుల ఉపాధ్యాయులతో పీఆర్‌టీయూ నాయకులు

డీఎంగా రాజ్యలక్ష్మి సేవలు అభినందనీయం

సత్తుపల్లిటౌన్: నష్టాల్లో ఉన్న సత్తుపల్లి ఆర్టీసీ డిపోను లాభాల బాట పట్టించి, అనేక అవార్డులు సాధించిన డీఎం రాజ్యలక్ష్మి సేవలు అభినందనీయమని పలువురు కొని యాడారు. బదిలీపై కొత్తగూడెం డీఎంగా వెళ్తున్న ఆమెను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు విజయశ్రీ, సాహితి, బాలస్వామి, కె.ఆనంద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యలక్ష్మి సన్మానిస్తున్న ఉద్యోగులు

నూతన డీఎంగా సునీత

సత్తుపల్లిటౌన్: నూతన డీఎంగా సునీత సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత డీఎం రాజ్యలక్ష్మి కొత్తగూడెం బదిలీ కాగా, నల్లగొండ డిపోలో ఎంఎఫ్‌గా పనిచేస్తున్న సునీతను పదోన్నతిపై కేటాయించారు. ఈ సందర్భంగా ఆమెకు అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఎంఎఫ్ ఎస్.సాహితి, వీబీఓ కిన్నెర ఆనంద్, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.



సునీత

బ్రెయిన్‌స్ట్రోక్‌తో హెడ్ కానిస్టేబుల్ మృతి



ఇస్లావత్ శివ (ఫైల్)

కారేపల్లి: కారేపల్లి పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ ఇస్లావత్ శివ (59) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామానికి చెందిన శివకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రాగా, హైదరాబాద్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడే చికిత్స పొందుతూ ఆయన గురువారం మృతి చెందగా, కారేపల్లి ఎస్ఐ బి.గోపి, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సహచార సిబ్బంది ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు.

శతాధిక వృద్ధురాలు మృతి



రాజమ్మ (ఫైల్)

వేంసూరు: మండలంలోని లింగపాలెంకు చెందిన రాయల రాజమ్మ(103) గురువారం మృతి చెందింది. ఆమెకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, నాయకులు దొడ్డా శంకర్‌రావు, యర్రా రమేష్, ఉడతనేని వెంకటేశ్వర్లు, నరుకుల కృష్ణయ్య, రాయల చెన్నారావు తదితరులు మృతదేహం వద్ద నివాళులర్పించి, కుటుంబీకులను పరామర్శించారు.

మంత్రికి ఆహ్వానం

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేజర్లలో విజయదశమి రోజున నిర్వహించే గ్రామదేవతల ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గ్రామస్తులు గురువారం ఆహ్వానపత్రిక అందజేశారు. గ్రామంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, బొడ్రాయి ప్రతిష్ఠ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో విస్సంపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోటీల నిర్వహణపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంఈఓ మురళీమోహన్‌రావు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 13, 14వ తేదీల్లో మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎంఈఓ బి.మురళీమోహన్‌రావు అధ్యక్షతన గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. అండర్–14, 15 విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల నిర్వహణపై పీఈటీతో చర్చించారు. పీఈటీలు మారాబత్తుల జమలయ్య, నరాల సాంబశివరెడ్డి, నాగేశ్వరరావు, అజీమ్, గోపిరెడ్డి, ఫాతిమా, వెంకటేశ్వరరావు, వేణు, రవికుమార్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

మధిర: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు శ్రీనిధి పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ బి.అంజన్‌బాబు తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన ఎంపిక పోటీల్లో డి.నాగఅఖిల్, బి.ఉదయ్‌శ్రీ, ఎస్.బాలపార్థిక ప్రతిభ కనబరిచి నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జట్టుకు ఎంపికయ్యారని వెల్లడించారు. విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్ చందు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, పీడీ ప్రవీణ్‌కుమార్, కరిష్మా అభినందించారు.

మెనూ ప్రకారం భోజనం

బోనకల్: ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఎంఈఓ దామాల పుల్లయ్య సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను బుధవారం తనిఖీ చేసిన ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం సరుకులను పరిశీలించి విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అంతేకాక మెనూ అమలు, జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ

ముదిగొండ: మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా అవగాహన కల్పించాలని ఖమ్మం ప్రత్యేక వైద్యాధికారి వై.రమేష్ సూచించారు. ముదిగొండ పీహెచ్‌సీలో గురువారం స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్‌లో భాగంగా వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వైద్యులు అరుణాదేవి, సూర్యప్రకాష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

22న చలో హైదరాబాద్

పెనుబల్లి: కేజీబీవీల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్‌తో ఈనెల 22న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీయూసీఐ జిల్లా కోశాధికారి శరత్ తెలిపారు. పెనుబల్లి సమీపాన కేజీబీవీ వద్ద కార్యక్రమ కరపత్రాలను గురువారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ, సుజాత, రమాదేవి, ధనలక్ష్మి, సుజాత, నాగమని, దేవి, రాధమ్మ, భవాని, లక్ష్మి పాల్గొన్నారు.

బోనకల్: కేజీబీవీ వర్కర్ల కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. బోనకల్‌లో గురువారం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల అసోసియేషన్ ఆధ్వర్యాన నిరసన తెలపగా ఆయన మాట్లాడారు. ఈనెల 22న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మమత, నాగమణి, వినీత, పుల్లమ్మ, అరుణ, ఉష పాల్గొన్నారు.

శ్రద్ధగా చదివితేనే విజయం

మధిర: విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని శ్రద్ధగా చదివితే విజయాలు సొంతమవుతాయని మధిర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.జైదాస్ తెలిపారు. కళాశాలలో యోగా క్లాసులతో పాటు హార్ట్ ఫుల్‌నెస్ ఎక్స్‌పీరియన్స్, హెల్ప్ కార్యక్రమం గురువారంతో ముగిసింది. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ తరగతులు నిర్వహించామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి బి.తారియాతో పాటు కెనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలేజీలో సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

బోనకల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు కల్పించడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ కాలేజీ ప్రహరీకి నిధులు మంజూరు చేయడమే కాక మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలుచేయాలని కోరారు. నాయకులు షేక్ నాగుల్‌మీరా, వంశీ, మనోజ్, సాయివెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ మహా ఉత్సవాలు

ముదిగొండ: పోషణ్ మహా ఉత్సవాల్లో భాగంగా స్థానిక జూనియర్ కాలేజీలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యాన అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ శారదాశాంతి సమావేశంలో మాట్లాడుతూ కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ, పోషకాహారం ఆవశ్యకతపై సూచనలు చేశారు. అలాగే, పోషకాహారం అందే వంటకాలను ప్రదర్శించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి రూ.20వేలు అందజేత

కల్లూరురూరల్: మండలంలోని నారాయణపురం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ జయరావు కుటుంబానికి రూ.20వేలను ఎంపీడీఓ డి.చంద్రశేఖర్ గురువారం అందచేశారు. జయరావు ఇటీవల అనారోగ్యం కారణాలతో మృతి చెందగా, ప్రభుత్వం తరఫున నగదు అందచేసి పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఈజీఎస్ ఏపీఎం హేమమాలిని, ఏఈ పుల్లారావు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ స్వర్ణవిజయచంద్ర

చింతకాని: పంటల సాగులో సేంద్రియ పద్ధతులు పాటించడం ద్వారా దిగుబడి పెరగడమే కాక నేలను రక్షించుకోవచ్చని మధిర ఏడీఏ స్వర్ణవిజయచంద్ర తెలిపారు. చింతకాని మండలం పాతర్లపాడులో సేంద్రియ విధానంలో సాగవుతున్న వరి, తదితర పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ విధానంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు వస్తాయని, పర్యావరణానికి కూడా హానీ ఉండదని చెప్పారు. ఏఓ మానస, ఏఈఓ తేజ, రైతు బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ముగిసిన శిక్షణ



మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

పెనుబల్లి: 'పోషణ్ బీ.. పడాయ్ బీ' అంశంపై అంగన్‌వాడీ టీచర్లకు పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్‌లో మూడు రోజులుగా ఇస్తున్న శిక్షణ గురువారం ముగిసింది. చిన్నారులు, లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ, ఆరోగ్యం తదితర అంశాలపై తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల పరిధి 102 మంది అంగ్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. సీడీపీఓ నిర్మల జ్యోతి, ఏసీడీపీఓ రత్తమ్మ, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, అనురాధ, సుజాత, భవాని, టెక్నికల్ అసిస్టెంట్ పృథ్వీ, అంగన్‌వాడీ టీచర్లు వెంకటపద్మ, విజయమ్మ, రత్నకుమారి పాల్గొనగా, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ బి.రూఫస్‌ను సన్మానించారు.